RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం04 నవంబర్2025



# అచ్చంపేటలో 10 నుంచి ఉచిత కంటి చికిత్స శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 10 నుంచి 16 వరకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. అచ్చంపేటలోని ఆయన నివాసంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, శిబిరాన్ని అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండవల్లి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో, చెన్నై శంకర్ నేత్రాలయం వైద్య నిపుణులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిబిరంలో కంటి సంబంధిత రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమై వారికి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మందులు, కంటి అద్దాలు కూడా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. శిబిర ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

# ఆగ్రహించిన పత్తి రైతులు - రోడ్డుపై బైఠాయింపు...!

కొర్రీలు పెడుతున్న సిసిఐ - తలలు పట్టుకున్న రైతన్నలు..భారీగా నిలిచిపోయిన వాహనాలు..(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ,యరగండ్లపల్లి లక్ష్మీ నరసింహ స్వామి అగ్రో పత్తి మిల్లు వద్ద రైతులు పత్తి కొనుగోలు చేయడం లేదని మిల్లు యజమానులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జిల్లా కలెక్టర్ వచ్చి చెప్పిన గాని పత్తి కొనుగోలు ప్రక్రియ చేయడం లేదని రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. పత్తి మిల్లు యజమానులు సరైన మద్దతు ధర ఇవ్వడం లేదని వాళ్ళు ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టించి పండించిన పత్తి పంటను అకాల వర్షం నష్టం చేయగా మిగిలిన పంటను అమ్ముకుందామంటే వీలు లేకుండా సిసిఐ కొర్రీలు పెడుతుందని వారు ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు స్లాట్ ల బుకింగ్ తంటా మరొకవైపు మ్యాచర్ రాకపోవడంతో వెనుతిరిగే పరిస్థితి ఉందని రైతులు ముకుమ్మడిగా ఆందోళన బాట పట్టారు. తమకు నచ్చిన వాహనాలను అనుమతిస్తూ మిగతా వాటిని గాలికి వదిలేస్తున్నట్లు వాళ్లు ధ్వజమెత్తారు. ఎంతో వ్యయప్రయాసాలకు పత్తి పంటను తీసుకొస్తే ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు రాకపోవడంతో తాము నిండా నష్టపోతున్నామని రైతన్నలు వాపోయారు. దళారులకు ఒక లెక్క రైతన్నలకు మరో లెక్కన అంటూ వారు విమర్శించారు. రోడ్డుపై రైతన్నలు చేస్తున్న ధర్నాతో మాల్ నుండి మర్రిగూడ కు వెళ్లే ప్రధాన రహదారి ట్రాఫిక్ జామ్ అయింది. స్థానిక పోలీసులు, వ్యవసాయ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చలు జరపగా పరిస్థితి ఉద్రిక్తంగా కొనసాగింది.







# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం వేగం కాంగ్రెస్ నేత జగన్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేగం పెంచిన కాంగ్రెస్ పార్టీ, సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా టీపీసీసీ రాష్ట్ర నాయకుడు జగన్ యాదవ్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జగన్ యాదవ్, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. బీసీ, దళిత, మైనార్టీ, యువత సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమల్లో ఉన్నాయని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమానత్వం, న్యాయం, స్వాభిమానం వంటి విలువలతో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో వెనుకబడిన వర్గాలు, మైనార్టీలు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వానికి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ యువ నాయకుడిగా ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పనిచేస్తున్నారని తెలిపారు. ఆయన విజయం బీసీ, దళిత సంక్షేమ దిశలో ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల మద్దతుగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ గౌడ్, మహేష్, అశోక్ సింగ్, మోహన్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ రమా సహిత సత్య నారాయణ స్వామి దేవాలయంలో

## కార్తీక పూజలు అభిషేకాలు వ్రతాలు




ప్రజా గొంతుక నవంబర్ 4 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ శ్రీ ఆంజనేయ రమ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో రేపు అనగా బుధవారం 05-11-2025 కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 6.00 గంటలకు గణపతి పూజ, 7-00 గంటలకు రమా సహిత సత్యనారాయణ స్వామి వార్లకు పంచామృతాలతో అభిషేకం, 9-30 నిముషాలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, 12-30 గంటలకు స్వామి అమ్మవార్లకు సామూహికంగా మహిళలచే వడిబియ్యం కార్యక్రమం జరుగును. అనంతరం మహా అన్న ప్రసాదం నిర్వహించబడును. సాయంత్రం 5-30 గంటలకు నీటిలో దీపాలు వెలుగించడానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయగలరని మనవి. గమనిక: సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొనేవారు రూ //251/- కమిటీ వారికి చెల్లించి వ్రతంలో కూర్చోగలరు. వ్రతం చేసేవారు పూలు, పండ్లు, కొబ్బరికాయలు, ప్రసాదాలు వెంట తెచ్చుకోగలరు. వ్రతం లో కూర్చునే వారికి దేవాలయం నుండి స్వామి వారి ప్రతిమ ఇవ్వబడును. ఇట్లు ఆలయ కమిటీ.....

# పశువులు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి.

గుండ్రెడ్డిపల్లిలో విజయవంతంగా ఉచిత పశు వైద్య శిబిరం.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 04:మెదక్ జిల్లా.తూప్రాన్ పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వాటి పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్స్ 320 డి డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఫర్ వెటర్నరీ క్యాంప్స్ లయన్ డాక్టర్ లింగమూర్తి జన్మదినం సందర్భంగా గుండ్రెడ్డిపల్లి లో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మేఘా పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు శుభ్రమైన నీరు అందించడం, పచ్చి మేత ఇవ్వడం, వేడి వాతావరణంలో నీడ కల్పించడం, వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించడం, మరియు వ్యాధులు సోకితే వెంటనే ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుచేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు సంరక్షణ అనేది ప్రతి రైతు బాధ్యత అని పశువుల గురించి రైతు కుటుంబాలు పూర్తి అవగాహనతో ఉండి పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త మాట్లాడుతూ నేటి బర్త్ డే బాయ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 5వ తేదీన తన ఒక నెల జీతం డబ్బులు హెచ్చించి పశువులకు బల సంవర్ధక మందులు రైతులకు అందించి వాటిని ఎలా ఎప్పుడూ ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ సీనియర్ పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ మాట్లాడుతూ పశువులను పెంచడం తోపాటు వాటి సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలనీ సూచించారు. అనంతరం తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుద్ద భాగ్యరాజు మాట్లాడుతూ పశువులకు ఎల్లప్పుడూ శుభ్రమైన, స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. పశువులకు పచ్చి మేతతో పాటు ఎండు మేత కలిపి అందించాలన్నారు. ప్రతిరోజూ పశువులకు అవసరమైన మొత్తంలో దాణా ఇవ్వాలన్నారు. పశువులకు అవసరమైన వ్యాక్సిన్లు, టీకాలు సకాలంలో వేయించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాదురి కృష్ణారెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుద్ద భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ నాగరాజు, లయన్ బ్రహ్మచారి, లయన్ సంజీవ్, లయన్ రామచంద్రం, లయన్ నాగరాజు, లయన్ రవి, పశు వైద్య సిబ్బంది రాజిరెడ్డి, రవి, చిరంజీవి, రామస్వామి, అశోక్, రమేష్, కృష్ణ, రామకృష్ణ, నిషారొద్దీన్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ఆధ్వర్యంలో మలేరియా నివారణ కార్యక్రమం





కాజీపేట మండలం, నవంబర్ 4 (ప్రజా గొంతుక):వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు కాజీపేట మండలంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండలో మలేరియా నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జి డబ్ల్యు ఎంసీ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, జవాన్ మంద అనిల్, హెల్త్ అసిస్టెంట్ శ్రవణ్, సానిటరీ సిబ్బంది మరియు హెల్త్ టీమ్ సభ్యులు ఏకశిలా హై స్కూల్ ఆవరణలో, అలాగే పరిసర ప్రాంతాల్లో మలేరియా స్ప్రే పంపింగ్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, గృహాల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏకశిలా హై స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షపతి, ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, కాలనీవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....



# స్నేహితుని అంత్యక్రియలకు ఆర్థిక సాయం

గండీడ్ నవంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి గుండప్ప అంత్యక్రియలో పాల్గొన్న 1999-2000 పదవ తరగతి జెడ్ పి హెచ్ ఎస్ గండీడ్ . స్నేహితుడు కుమ్మరి గుండప్ప రాత్రి పరమపదించారు. మరణ వార్త తెలుసుకున్న మిత్రులు పార్థివదేహానికి నివాళులు అర్పించి స్నేహితులు అందరు కలిసి 39000 రూపాయలు మిత్రుని కుటుంబీకులకు ఖర్చుల నిమిత్తం చిన్న సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమలో, గుముడాల చెన్నయ్య ,బి రాములు, పి జనార్ధన్ రెడ్డి,సి శ్రీకాంత్, సాజిత్, మహేందర్, రవి, నర్సిములు, వెంకటయ్య శంకర్ సురేందర్, బి రాములు, గంగాధర్ రెడ్డి ,శ్రీనివాసులు, కేశవులు, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు




# రాష్ట్ర స్థాయి పోటీలకు గురుదేవ్ విద్యార్థుల ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఖమ్మం లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో గురుదేవ్ విద్యార్థులు ఇద్దరు వి.నంద గోపాల్ (9వతరగతి) ఎం.సుశాంత్ (9వతరగతి) హ్యాండ్ బాల్ పోటీలలో తమ ప్రతిభను కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు హెచ్. జి.వి.ప్రసాద్ అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహ్మణ్యం,జి.శ్రీనివాస్ విద్యార్థులు ఇద్దరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా గెలుపొందాలని ఆశీర్వదించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అంగన్ వాడి పాఠశాలకు కుర్చీలు బహుమతి


వలిగొండ నవంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఆశా వర్కర్ వరకాంతం మమత తన భర్త రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం అంగన్వాడి పాఠశాలకు మంగళవారం కుర్చీలు బహుమతిగా అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ అంగన్వాడి టీచర్ కోమాల కలమ్మ బాల జ్యోతి స్వరూప వరలక్ష్మి అచ్చమ్మ ఉమా తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా తెలంగాణ రైతు రక్షణ సమితి నూతన కమిటీ ఎన్నిక



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 4:మెదక్ జిల్లా నూతన కమిటీ కార్యవర్గం జిల్లా అధ్యక్షులు అంతం గారి వెంకటేశం జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్,ఉపాధ్యక్షులు కే అశోక్ రెడ్డి,ఉపాధ్యక్షులు నరేందర్ ప్రధాన కార్యదర్శి మామిడి నర్సారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మిరియాల చంద్రశేఖర్ ముఖ్య సలదారు కొండ ఎల్లంయాదవ్, కార్యదర్శిలుబోయని రమేష్ యాదవ్,కార్యదర్శి యేసయ్య,కుశాధికారికురుమ బేతయ్య, కార్యవర్గ సభ్యులు పరశు యాదవ్,కే మహేష్ నాయక్,ఇదే నూతన మెదక్ జిల్లా రైతు రక్షణ సమితి కార్యవర్గం జై కిసాన్ జై జై కిసాన్ పత్రిక మిత్రులకు నమస్కారము యొక్క వార్త పంపాలని రైతుల పక్షాన సంఘం పక్షాన మా అందరి పక్షాన నమస్కారం చేస్తూ తెలుపుతున్నాము.

# ఆధార్ సేవ కేంద్రాల్లో ఇబ్బందులు .



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 04 నవంబర్ 2025.భాగ్యనగరం హైదరాబాద్ కేంద్రంలో గల , అమీర్ పేట లో ఉన్న ఆధార్ సేవ కేంద్రంలో , ప్రజలు అనునిత్యం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను , అమీర్ పేట లో ఉన్న కేంద్రంలో ఎన్రోల్మెంట్ విషయమై , మూడు రాష్ట్రాలకు చెందిన ( తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ , ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు ) ప్రజలు ఆధార్ సేవా కేంద్రంలో ఆధార్ ఎన్రోల్మెంట్ విషయమై వివిధ కారణాలతో , సమస్య పరిష్కార విషయమై , చాలా రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. రోజుకు కేవలం 150 మందికి మాత్రమే , ఆధార్ సేవ పరిష్కారం కల్పిస్తున్నారు. మిగతావాళ్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పొరుగు రాష్ట్రాలకు చెందిన వారు, ఉదయమే చిన్న పిల్లలతో వచ్చి నానా రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని , ఆధార్ సేవ కేంద్రంలోకి వచ్చిన వారందరికీ అవకాశం కల్పించేలా, సమస్యలు పునరావటం కాకుండా, అధికారులు దృష్టి సారించాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొనడం వల్ల అసంతృప్తికి లోనవుతున్నారు. సమస్య దృష్టి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, పరిష్కారం చేయాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాద్రి బ్లడ్ సెంటర్నుప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో, ఓంకార్ ప్లాజామూడవ ఫ్లోర్ నందు"భద్రాద్రి బ్లడ్ సెంటర్"ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి భద్రాద్రి బ్లడ్ సెంటర్ ను ప్రారంభించారు.మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావడంతో చికిత్స నిమిత్తం వచ్చే ప్రజలకు రక్తం అందుబాటులో ఉండడంకొరకు ఏర్పాటు చేసిన భద్రాద్రి బ్లడ్ సెంటర్ నిర్వాహకులనుఅభినందించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,పట్టణప్రముఖులు,కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల

# సందర్భంగా,వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న టాలెంట్స్కూల్విద్యార్థులు :

సత్తుపల్లి అక్టోబర్ 4 ప్రజా గొంతుకు న్యూస్ రాంబాబు :వ్యాస రచన పోటీల లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ళ కావ్య సత్తుపల్లి సమితి స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి బహుమతి అందుకోవడం జరిగింది. అదేవిధంగా పాఠశాల స్థాయిలో తెలుగు మీడియం నుంచి ముప్పాల కావ్య ప్రథమ బహుమతి, కొట్టె మౌనిష ద్వితీయ బహుమతి, చింతకింద హేమ సుహాసిని తృతీయ బహుమతిని, ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ బహుమతి చిన్నంశెట్టి లాస్య శ్రీ, ద్వితీయ బహుమతి కలవకుంట్ల లక్ష్మీ ప్రసన్న, తృతీయ బహుమతి జక్కంపూడి తన్వీ, హిందీ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి షేక్ ఆస్పియా, ద్వితీయ బహుమతి షేక్ హుస్సేన్ బి, తృతీయ బహుమతి షేక్ సుమయ కౌసర్ లు సాధించి సర్టిఫికెట్ మరియు షీల్డ్ లు బహుమతులు అందుకోవడం జరిగింది. విజేతలను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ పులి అరుణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.



# గద్వాల పీజీ సెంటర్లో నిర్మించిన కొత్త

## అకాడమిక్ బిల్డింగ్ ని ప్రారంభించాలి.

పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గారికి వినతిలి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యలి జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 4 (ప్రజా గొంతుక ): మహబూబ్నగర్ లోని పాలమూరు యూనివర్సిటీలో రిజిస్టార్ ను కలిసి గద్వాల పీజీ సెంటర్ అభివృద్ధికి కృషి చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పీజీ సెంటర్లో కొత్త అకాడమిక్ బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. తక్షణమే అకాడమిక్ బిల్డింగ్ ని ప్రారంభించి అందులో క్లాసులు నిర్వహించాలని తెలిపారు.విద్యార్థులకు క్లాస్ రూములు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అదేవిధంగా నిర్మాణం పూర్తయిన బాస్కెట్ బాల్ కోర్టును కూడా త్వరగా ప్రారంభించాలని తెలిపారు.పీజీ సెంటర్లో సైన్సు కోర్సులను ప్రవేశపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రేమలత తదితరులు ఉన్నారు.



# రోడ్లపై ధాన్యం ఆరబోయద్దూ...

పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 4) మండలంలో రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన ఎల్లాపూర్ వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.



# ఈనెల ఒకటి నుండి డిపాజిట్ సేకరణ మాసొచ్చావం...

డిసిసిబి మేనేజర్ దీపక్ కుమార్..ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 4) జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి 30 వరకు డిపాజిట్ల సేకరణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ దీపక్ కుమార్ వెల్లడించారు, మాస ఉత్సవాలలో భాగంగా ఆయన మండల కేంద్రమైన పాపన్నపేటలో మాట్లాడారు. ఇందులో భాగంగా స్వర్ణనిధి డిపాజిట్ పథకం చేపట్టినట్లు ఆయన తెలిపారు, ఈ పథకంలో భాగంగా 444 రోజులకు గాను అత్యధిక శాతం 7.75 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ ఇస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు, తమ బ్యాంకులో లాకర్ సౌకర్యంతో పాటు గోల్డ్ లోన్ సౌకర్యం ఉందని ఆయన వెల్లడించారు.




# అయిజ ఎస్సై గారికి వినత పత్రాన్ని అందజేసిన

ఆటో డ్రైవర్లు, ప్రైవేటు బస్సుల డ్రైవర్ల యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో అయిజ మండలానికి చెందిన భారీ మొత్తంలో ఆటో డ్రైవర్లు, ప్రైవేటు బస్సుల డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యం లో నేడు అయిజ పోలీస్ స్టేషన్ కేంద్రంలో గౌరవనీయులైన ఐజ ఎస్సై శ్రీనివాసులు గారికి వినత పత్రాన్ని అందజేస్తూ గత కొన్ని రోజుల కిందట మా సాటి డ్రైవర్ మాల వీరేష్ బింగి దొడ్డి మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి కొట్ట డంతో మాల వీరేష్ అక్కడికక్కడే మరణించారు,, కానీ ఇప్పటికైనా మర ణించిన మాల విరేష్ కుటుంబ సభ్యు లపై దయవుంచి వీరేష్ మరణానికి కారకులైన వారిని వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ విరేష్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని భారీ మొత్తంలో ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో అయిజ ఎస్సై శ్రీనివాసులు గారికి వినత పత్రాన్ని అందజేశారు.. ఎస్సై గారు దానికి సానుకూలంగా స్పందిస్తూ మాల వీరేష్ మరణానికి దీనికి కారకులైన త్వరలో పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# బిచ్కుంద మండలం లోని పుల్కల్ వరికొనుగోలుకేంద్రాన్నిపరిశీలించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

మంగళవారం జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి) బిచ్కుంద మండలంలోని పుల్కల్ పీపీసీ సెంటర్ను సందర్శించి, కొనసాగుతున్న వరి సేకరణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా సమీక్షించారు.సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుల్కల్ పీపీసీ ద్వారా ఇప్పటివరకు 670 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించడం జరిగిందనీ అన్నారు.తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా సేకరించిన వరిధాన్యాన్ని నిర్ణీత తేమ స్థాయికి చేరుకున్న వెంటనే రైస్ మిల్లులకు తరలించాలనీ, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, ఆన్లైన్ ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని, మిల్లర్ రసీదులు సకాలంలో అందేలా చూడాలని, తద్వారా రైతులకు కొనుగోలు చేసిన 48 గంటలలోపే చెల్లింపులు జరగాలనీ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి,డి సి ఎస్ ఓ. డి ఆర్ డి ఓ. డీసీ ఓ డి ఎం సి స్ డి ఎం ఓ., తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం04 నవంబర్2025

# 42% రిజర్వేషన్ వినతి పత్రం ఇచ్చిన బిసి ఎస్ ఎస్టి జేఏసీ నాయకులు





– గద్వాల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేత 42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి"ఆధ్వర్యంలో బీసీ లకు 42% విద్యా, ఉద్యోగాలు,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల 9వ షెడ్యూల్ చేర్పు మరియు కామా రెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి విజ్ఞప్తి. మేము "42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి" తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టుతున్నాము. –రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెం. 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద 9వ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి 9%ష్ట్ర% షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని మనవి చేస్తున్నాము.–రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. 3. 42% రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ చేయాలి. అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి. –కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20,000కోట్ల ఖర్చు చేస్తామని ప్రకటించినా, మొదటి సంవత్సరంలో కేటాయించిన 9,200 కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. –రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలలో 90 శాతం ప్రాతినిథ్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలలో 90% ప్రాతినిత్యం బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిథ్యం రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాము. మా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వేమన. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ మహారాజ్. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా సలహాదారుడు నరేష్ మహారాజ్.అఖిలపక్ష జిల్లా అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట రాములు. %దీజ% రాష్ట్ర సంక్షేమ సంఘం అర్చన గౌడ్.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ శంకరా ప్రభాకర్. బహుజన రాజ్యసమితి అధ్యక్షుడు వినోద్ కుమార్. తెలంగాణ రైతు సంక్షేమ సమితి కృష్ణయ్య. కృష్ణం. రమేష్.నాగార్జున. భాస్కర్. జోష్ రాజు. నాగరాజు. నరేష్. శివం.– బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలలో పోటీ ఎక్కువ ఉన్నా,సాధించడం సులువే



స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, వాడాల రాములు నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:04 అత్యున్నతస్థాయి అధికారినుండి అటెండర్ వరకు ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలల నుండి మరియు పేదరికం నుంచి వచ్చినవారే అని హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ వాడాల రాములు అన్నారు. మంగళకారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్య మరియు ఉద్యోగ పోటీ పరీక్షలపై అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఒకలక్ష్యాన్ని పెట్టుకుంటే వదలకుండా చివరివరకు పట్టువదలకుండా చదివితే విజయం సాధిస్తారని అన్నారు. క్రమశిక్షణతో సమయాన్ని వృదా చేయకుండా చదవాలన్నారు.గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు త్వరలో ఎంఆర్పీ ఆధ్వర్యంలో 'కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ సెల్' హాలియాలో ఏర్పాటు చేయనున్నమని,దీని ద్వారా అన్నీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ మరియు మెటీరియల్ అందిస్తామని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠన సామర్థ్యన్ని పెంపొందించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శిల్పా, ఘన్ శ్యామ్, హైమావతి, అధ్యాపకులు, ఆది రెడ్డి కుకుడాలా ఆంజనేయులు, నాగి రెడ్డి, నక్క శేఖర్,షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు 42% రిజర్వేషన్9షెడ్యూల్లో చేర్చాలంటూ తాసిల్దార్ కు వినతి

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలంటూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో గుర్రంపోడు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షం మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ను విద్య ఉద్యోగ స్థానిక స్థలాలలో రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 9 షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ మహేష్ బీసీ ఎస్టీ జేఏసీ నాయకులు వెంకటయ్య ముదిరాజ్, నరసింహ యాదవ్, శేఖర్ గౌడ్, యాదగిరి,మహేష్ నాగార్జున, సైదులు, రామంజి శివ,నరసింహ, సురేష్, మహేష్ శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి:



మద్నూర్ మండలం మార్కెట్ యార్డ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి.కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి.వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్నూర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కాటన్ జిన్నింగ్ మిల్లుల వారితో చర్చించారు.జిన్నింగ్ మిల్లు, సీపీ ఓ. మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ ,,స్థానిక లోకల్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు, సంబధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుండి కొనుగోలు ప్రక్రియ జరగాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, దీనికి కామారెడ్డి జిల్లా కాటన్ మిల్లర్స్ , ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సుముఖతను వ్యక్తపరిచారన్నారు.అకాల వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర (%మీఘా%) చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్లు: సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని సమస్యల పరిష్కారం: సాంకేతిక లోపాలు,సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .పత్తి కొనుగోలు ప్రక్రియ ను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మార్కెటింగ్ అధికారి రమ్య, కార్యదర్శి రాజకుమార్, సిబ్బంది, సీసీఐ ప్రతినిధులు, పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో లోవోల్టేజ్ కీ శాశ్వత పరిష్కారానికి కృషి.. తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఎడతెరిపి లేకుండా కురిసిన వానల వల్ల ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం తగిన స్థలాన్ని గుర్తించే దిశగా, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పలు ప్రాంతాలను పర్యటించారు. రవి మాట్లాడుతూఈ సందర్భంగాస్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారులు వెంటనేతక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఇంటికీ స్థిరమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తున్నాం.అలాగే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన విద్యుత్ అధికారులకు ఏఈ సత్యనారాయణ రెడ్డికి వారి సిబ్బందికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజెస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమం లో ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ మెన్ భాస్కర్, కాంట్రాక్టర్ లు ,రాంగోపాల్ రావ్, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం పునఃస్థాపన ను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్, సబ్‌కలెక్టర్‌కిరణ్మయి



కామారెడ్డి జిల్లా మంగళవారం కామారెడ్డి/బాన్సువాడ. ప్రజాగొంతుక. కరుణాకర్.నస్రుల్లబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో నేషనల్ హైవే %–765ణ% రోడ్డు విస్తరణ పనుల ప్రభావం వల్ల తొలగించాల్సిన డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపన విషయమై మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ విట్టల్ , తహసీల్దార్ నస్రులాబాద్ కె. సువర్ణ, మాజీ సర్పంచ్ రాము, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో రోడ్డు విస్తరణ కారణంగా విగ్రహం తొలగించాల్సిన పరిస్థితులు వివరించగా గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. గ్రామంలో విగ్రహం పునఃస్థాపనకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా గుర్తించి, అధికారులు గ్రామ పెద్దల తో చర్చించి అంబేద్కర్ విగ్రహాన్ని గౌరవప్రదంగా కొత్త స్థలంలో ప్రతిష్ఠించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ప్రజలు కూడా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో విగ్రహ పునఃస్థాపన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు